EENADU
Launch of B.Tech. Courses

ఈనాడు తమిళనాడు | గురువారం 1 ఆగస్టు 2019




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రత్యూష్ పాండ

# 'ఇంజినీరింగ్ కోర్సులకు పెరిగిన ప్రాధాన్యం'

**టీనగర్, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ కోర్సులలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ విభాగాలు మరో పదేళ్లలో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటాయని చెన్నై పోరూర్‌లోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రం ఇంజినీరింగ్ శాఖ ప్రధాన నిర్వాహకుడు రాజు పేర్కొన్నారు. ఇక్కడ కొత్తగా ప్రవేశపెట్టిన ఇంజినీరింగ్, సాంకేతిక విద్యా కోర్సుల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. కులపతి వెంకటాచలం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజు ప్రసంగిస్తూ.. విద్యార్థుల అభివృద్ధికి కులపతి తీసుకుంటున్న చొరవను అభినందించారు. అనంతరం ఉప కులపతి విజయరాఘవన్ ప్రసంగిస్తూ తమ వర్సిటీలో ఇప్పటికే వైద్యం, సాంకేతికత సంబంధిత పరిశోధనలపై విద్యా బోధనలు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొత్తగా ఇంజినీరింగ్ కోర్సులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బీటెక్ కోర్సు విద్యార్థులు అన్ని నైపుణ్యాలు పెంచుకొనేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతకుముందు బీటెక్ విద్యా బోధన పథకాలను కులపతి వెంకటాచలం ప్రారంభించారు. విప్రో సంస్థ టాలెంట్ ఎక్విజిషన్ డైరెక్టర్ విశ్వనాథన్, ఐఐటీఎం కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు ప్రత్యూష్ పాండ, అమెరికాలోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయ అధ్యాపకుడు సుందర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.